TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 97 | ఆదివారం 24-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## ప్రియాంకా గాంధీ భారీ మెజార్టీతో ఘన విజయం

- రాహుల్ రికార్డ్ బ్రేక్
- మూడు లక్షల పైచిలుకు మెజార్టీతో ప్రియాంక విజయం
- రెండో స్థానంలో సిపిఐ అభ్యర్థి
- మూడో ప్లేస్‌లో నిలిచిన బిజెపి నవ్య హరిదాస్



**వయనాడ్:** కేరళలోని వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో సరికొత్త రికార్డు నమోదు అయ్యింది. కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ అత్యధిక మెజారిటీతో విజయాన్ని నమోదు చేయనున్నారు. ఈ ఏడాది ఆ స్థానం నుంచి ఆమె సోదరుడు రాహుల్ గాంధీ సుమారు 3.65 లక్షల ఓట్ల తేడాతో నెగ్గారు. అయితే రాహుల్ గాంధీ రాజీనామాతో ఆ స్థానం నుంచి ప్రియాంకా గాంధీ పోటీ చేశారు. ఉప ఎన్నికలో ప్రియాంకా గాంధీ హుల్ మెజారిటీని దాటేశారు. తాజా సమాచారం ప్రకారం.. ప్రియాంకా గాంధీ 3,82,517 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.. మొత్తం ప్రియాంకాకు

మిగతా 2లో

## హైదరాబాద్ సిటీ తాగునీటికి 20 టీఎంసీల గోదావరి జలాలు - రేవంత్ రెడ్డి

- జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల గోదావరి జలాలు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్ తదితరులు పాల్గొన్నారు.
వచ్చే నెల ఒకటో లోగా టెండర్లు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2లో

# మహాయుతిదే మళ్లీ అధికారం



**ముంబై :** మహారాష్ట్రలో మహాయుతి కూటమి సంచలన విజయం నమోదు చేసింది. ఊహించని విధంగా ఏకపక్షంగా గెలుపు సాధించి రెండోసారి అధికారం పీఠాన్ని కైవసం చేసుకుంది. తమదే గెలుపు అని ఆశలు పెట్టుకున్న ఎంవీఏ కూటమిని మరాఠా ప్రజలు తిరస్కరించారు. నామ మాత్రపు సీట్లకు పరిమితం చేసారు.
కాంగ్రెస్‌కు బాగా పట్టున్న విదర్భంలో హస్తం పార్టీకి రిక్తహస్తాలే మిగిలాయి. ఇక షుగర్ బెల్ట్ లో బిజెపి బలంగా ఉన్న శరద్ పవర్ ఎన్సీపికి చుక్కలు చూపింది.. ఇక ముంబైలోనూ, చుట్టు ఉన్న అర్బన్ ప్రాంతాలలో థాక్రే శివసేనకు ఎదురు దెబ్బలే తగిలాయి.. గతం కంటే ఎంవిఎ కూటమి 60 శాతం స్థానాలు తగ్గాయంటే బిజెపి హవా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ 149, శివసేన ఏక్‌నాథ్

మిగతా 2లో

- 288 సీట్లున్న అసెంబ్లీలో 228 స్థానాల్లో గెలుపు
- 149 చోట్ల పోటీ.. 132 సీట్లు గెలుచుకున్న బీజేపీ
- అజిత్, ఏక్‌నాథ్ షిండే పార్టీలకు రికార్డు విజయాలు
- మహా వికాస్ అఘాడీ కూటమికి ఘోర పరాభవం
- మధ్యాహ్నం వరకు 47 స్థానాలకే పరిమితం
- 101 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్.. దక్కింది 16 సీట్లే
- థాకరే శివసేన, శరద్ పవార్ పార్టీలకు భంగపాటు
- ప్రధాని మోదీ హామీలకు మరాఠ జనం ఆమోదం
- గేమ్ చేంజర్‌గా మారిన రైతు రుణమాఫీ, లడ్కీ బెహన్ పథకాలు

## అదానీకి సెబీ షాక్..

**- లంచాలు ఇచ్చిన అభియోగాలపై విచారణ చేపట్టిన సెబీ**

- అమెరికా ఇచ్చిన సమాచారంతో విచారణ ప్రారంభం
- నిజాలు నిగ్గుతేల్చేందుకు దర్యాప్తు
- షేర్ల ధరల పెంపుపై కూడా విచారణ
- సమగ్ర నివేదిక ఇవ్వాలని స్టాక్ ఎక్స్చేంజ్ అధికారులకు ఆదేశం



**ముంబయి :** ముంబయి - బిలియనీర్ పారిశ్రామికవేత్త గౌతం అదానీకి సెబీ షాక్ ఇచ్చింది. సోలార్ పవర్ కాంట్రాక్ట్‌ల కోసం ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా ఇతర రాష్ట్రాల అత్యున్నత స్థాయి వ్యక్తులకు దాదాపు రూ. 2,200 కోట్ల లంచం ఇచ్చినట్టు అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ సహా ఇతరులపై అమెరికాలో అభియోగాలు నమోదైన వేళ సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) రంగంలోకి దిగింది. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ నుంచి గ్రాండ్ జ్యూరీ ఆదేశాలను అదానీ గ్రూప్ ఉల్లంఘించిందో, లేదో తెలుసుకునేందుకు

మిగతా 2లో

## రేవంత్ రెడ్డి కక తప్పు చేయని నరేందర్ రెడ్డికి శిక్ష : కేటీఆర్

- తప్పు చేయకుండానే జైళ్లల్లో మగ్గుతున్న రైతులు
- సొంత నియోజకవర్గమైతే నీ సామ్రాజ్యమా?
- దుర్మార్గులు.. నియంతుల పాలన అంటే ఇదే!
- పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చర్లపల్లి జైల్లో పట్నంతో కేటీఆర్ ములాఖత్

2



## త్వరలో రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు.. మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి :** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ వేణులతో కలిసి సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి రైతుల జిల్లా అని, ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయన్నారు. ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలన్నారు. సన్న వడ్లకు

మిగతా 2లో



## డిసెంబర్ 8 నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

2లో

## తెలంగాణలో ప్రజా తిరుగుబాటు ఖాయం.. బండి సంజయ్

2లో



## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్.. త్వరలో ఖాతాల్లోకి : సీఎండీ



2లో

# మహాయుతిదే మళ్లీ అధికారం

షిండే పార్టీ 81, ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం 59 స్థానాల్లో పోటీ చేశాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్ 101, శివసేన-యూబీటీ 95, ఎన్‌సీపీ-ఎస్పీ 86 స్థానాల్లో బరిలోకి దిగాయి. ఇక శనివారం కౌంటింగ్ జరుగుతుండగా..ఇప్పటి వరకు ప్రకటించిన ఫలితాల్లో అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ 132 చోట్ల, శివసేన షిండే పార్టీ 55 స్థానాలు, అజిత్ పవార్ ఎన్‌సీపీ 41 చోట్ల విజయం సాధించాయి. మొత్తమ్మీద బీజేపీ కూటమి 228 స్థానాల అధిక్యంలో కొనసాగుతోంది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్ 16, శివసేన-యూబీటీ 21, ఎన్‌సీపీ-ఎస్పీ 10 స్థానాల్లో అధిక్యంలో ఉన్నాయి.. ఈ కూటమి 47 స్థానాలకు పరిమితం కానున్నట్లు ఓట్ల లెక్కింపు సరళిని బట్టి తెలుస్తోంది.. కాగా, ఎంఐఎం రెండు సీట్లలో పాగా వేసింది. మరో 11 చోట్ల ఇతరులు అధిక్యంలో కొనసాగుతున్నారు.

**మహాయతి విజయంలో..**

మహాయుతి విజయం వెనుక ఓబీసీ అంశం బలంగా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అదే విధంగా బీజేపీ నేతల ప్రచారంతో వారు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రజల్లోకి వెళ్లాయి. సమిష్టిగా మహాయుతి నేతలు పని చేయటమే విజయానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పక్కా వ్యూహాత్మకంగా మహారాష్ట్రలో మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. 288 సీట్లున్న మహారాష్ట్ర అసెంబ్లీలో 220 పైగా స్థానాలు గెలుచుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలకు అనుగుణంగా కూటమి వ్యూహాత్మకంగా ప్రచారం సాగించింది. ఎన్నికల్లో గెలివాలంటే కీలకమైన మరాఠా, మహిళా, యువత, ఓబీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలతో పాటుగా మరిన్ని హామీలు ఇచ్చింది. ఆ హామీలే ఎన్నికల్లో బ్రహ్మాస్త్రంగా పని చేసాయనే వాదనలు వినిపిస్తున్నాయి.

**రైతు రుణ మాఫీ గేమ్ చేంజర్..**

ఎంవీఏ కూటమి హామీలిచ్చినా..అమలు చేస్తున్న మహాయుతి వైపే ప్రజలు మొగ్గు చూపించారు. మహాయుతి విజయం వెనుక ఈ ఎన్నికల్లో ఇప్పటికే అమలు చేస్తున్న లడ్‌కీ బెహన్ పథకం మొత్తాన్ని పెంచి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 15వందలుగా ఉన్న ఈ పథకం లబ్ది మొత్తం తాము అధికారంలోకి వస్తే 2, 100కి పెంచారు. ఈ పథకం కింద మహిళలకు మూడు నెలల మొత్తాన్ని ముందుగానే ఇచ్చారు. ప్రస్తుతం అందిస్తున్న వృద్ధాప్య పెన్షన్ రూ.15 వందల నుంచి రూ. 2,100కి పెంచుతామన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఈ ఎన్నికల్లో గేమ్ చేంజర్‌గా మారింది. ఇక.. రైతులకు షెట్కారీ సమ్మాన్ యోజన కింద ఏటా రూ.15వేలు ఇస్తామని కూటమి హామీ ఇచ్చింది. రైతులు, మహిళలతో పాటు విద్యార్థులకు హామీలు గుప్పించింది. విద్యార్థులకు 25లక్షల ఉద్యోగాలు, 10 లక్షల మంది విద్యార్థులకు నెలకు రూ.10వేల ఇస్తామన్న హామీలు పని చేసాయి.

# ప్రియాంకా గాంధీ భారీ మెజార్టీతో ఘన విజయం

5.78 లక్షల ఓట్లు పోలయ్యాయి. రెండవ స్థానంలో కమ్యూనిస్టు అభ్యర్థి సత్యన్ మోకర్కి 1.95 లక్షల ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ లక్ష ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు.(రాహుల్ ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానం నుంచి తన సభ్యత్వాన్ని నిలుపుకుంటూ వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. అందుకే రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ ఇక్కడ జరుగుతున్న ఉపఎన్నికలో మొదటిసారి పోటీ చేశారు. మొదటిసారి పోటీ చేసినా ఆమె ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ తన తొలి ఎన్నికల సమరంలోనే ఘన విజయాన్ని అందుకున్నారు. వయనాడ్ లోక్ సభ ఉపఎన్నికలో 4,08,036 ఓట్ల మెజార్టీతో ఆమె అద్భుత విజయాన్ని సాధించారు.

తన విజయంపై ప్రియాంక స్పందిస్తూ... వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మీరు నాపై ఉంచిన నమ్మకానికి ఎంతో సంతోషిస్తున్నానని చెప్పారు. ఈ విజయం మీదేనని అన్నారు. పార్లమెంట్ లో మీ గొంతుకనవుతానని... వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. మరోవైపు సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో, సోమవారమే ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. తన సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి లోక్ సభలోకి ప్రవేశించి... ఎంపీగా ఆమె ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సమాచారం. గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో ఉండటం గమనార్హం. ఇప్పటికే రాహుల్ గాంధీ లోక్ సభలో, సోనియాగాంధీ రాజ్యసభలో సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు ప్రియాంక లోక్ సభలోకి అడుగుపెట్టబోతున్నారు. రెండు దశాబ్దాల క్రితం గాంధీ - నెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక గాంధీ.. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోక దిగి, రికార్డు సృష్టించారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో సమీప అభ్యర్థిపై 3.94 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ రాజీనామా చేసిన స్థానంలో పోటీ చేసి విజయాన్ని నమోదు చేసుకున్నారు. రాహుల్ సాధించిన 3.64 లక్షల ఓట్ల మెజార్టీని దాటేసి రికార్డ్ సృష్టించారు. 'ప్రజా ప్రతినిధిగా ఈ ప్రయాణం కొత్తేమో కానీ.. ప్రజల తరఫున పోరాటం కొత్త కాదు అంటూ జనంలోకి దూసుకెళ్లారు ప్రియాంక.

30 ఏళ్లు గృహిణిగా పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయని ప్రియాంక, తాజాగా ప్రజా సమస్యలపైనా పోరాడేందుకు సిద్ధమయ్యారు. "నేనో ఫైటర్.. మీ తరఫున బలమైన గొంతుకనవుతా.." అని ఆమె చేసిన వ్యాఖ్యలే ప్రజలను ఆమె దగ్గరకు చేర్చాయి.

ప్రియాంక గాంధీ నెహ్రూ-గాంధీ కుటుంబంలో రాజకీయాల్లోకి వచ్చిన 10వ సభ్యురాలు. పార్లమెంటుకు చేరిన ప్రియాంక కంటే ముందు గాంధీ కుటుంబం నుంచి జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, ఫిరోజ్ గాంధీ, సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, మేనకా గాంధీ, వరుణ్ గాంధీ, రాహుల్ గాంధీలు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రియాంక గాంధీ ఇప్పుడు తన రాజకీయాలను దేశంలోని దక్షిణ ప్రాంతం నుండి ప్రారంభించడం విశేషం. ప్రియాంక గాంధీకి రాజకీయ జీవితంలో ఇది మొదటి ఎన్నిక. ఇక్కడ ఆమె సీనియర్ సిపిఐ నాయకుడు సత్యన్ మొకేరి, బీజేపీకి చెందిన నవ్య హరిదాస్‌పై పోటీ చేశారు.

తన సోదరుడు రాహుల్‌గాంధీలా ప్రియాంక గాంధీ ఘనవిజయాన్ని పునరావృతం చేయగలదా అనే దానిపైనే అందరి దృష్టి నెలకొంది. అయితే 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ 4,31,770 ఓట్లతో, 2024 సాధారణ ఎన్నికల్లో 3,64,422 ఓట్లతో గెలుపొందారు. రాహుల్ గాంధీ అమేథీ నుంచి ఎంపీగా కొనసాగాలని నిర్ణయించుకోవడంతో ఈ ఏడాది ప్రారంభంలో వయనాడ్ సీటును ఖాళీ చేశారు. దీంతో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ బరిలోకి దిగి చరిత్ర సృష్టించారు.

**గాంధీ-నెహ్రూ కుటుంబం నుంచి పార్లమెంటుకు..**

ప్రియాంక కంటే ముందు గాంధీ కుటుంబం నుంచి జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, ఫిరోజ్ గాంధీ, సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, మేనకా గాంధీ, వరుణ్ గాంధీ, రాహుల్ గాంధీలు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రియాంక గాంధీ ఇప్పుడు తన రాజకీయాలను దేశంలోని దక్షిణ ప్రాంతం నుండి ప్రారంభించారు. ఆమె తన నానమ్మ, దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, తల్లి సోనియా గాంధీ, అత్త మేనకా గాంధీ తర్వాత పార్లమెంటుకు చేరుకున్న నాల్గవ మహిళా సభ్యురాలు.

**జవహర్‌లాల్ నెహ్రూ:**

దేశానికి మొదటి, ఎక్కువ కాలం పనిచేసిన ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ. 1912 సంవత్సరంలో రాజకీయాల్లో క్రియాశీలకంగా మారారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఆయన తన మొదటి ఎన్నికల్లో పోటీ చేశారు. ఆగస్టు 15, 1947 నుంచి మే 27, 1964 వరకు 16 ఏళ్లపాటు ప్రధానిగా ఉన్నారు.

**ఇందిరా గాంధీ:**

ఇందిరా గాంధీ కాంగ్రెస్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యునిగా రాజకీయాలు ప్రారంభించారు. కానీ ఆమె తన తండ్రి మరణం తర్వాత 1967లో ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానం నుండి తన మొదటి ఎన్నికల్లో పోటీ చేశారు. ఇందిరా గాంధీ1966-77 మధ్య, 1980 నుండి 1984 వరకు దేశానికి ప్రధానిగా ఉన్నారు. ఇందిరా గాంధీ తన హయాంలో ప్రతిపక్ష నాయకుల కదలికలను ఆపడానికి విధించిన ఎమర్జెన్సీ ఇప్పటికీ విమర్శలకు గురవుతోంది.

**ఫిరోజ్ గాంధీ:**

ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్ గాంధీ దేశ స్వాతంత్ర్య ఉద్యమాలలో చాలా చురుకుగా ఉండేవారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై ప్రతాప్‌గఢ్-రాయ్‌బరేలీ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత 1957లో యూపీలోని రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు.

**సంజయ్ గాంధీ:**

ఇందిరా గాంధీ చిన్న కుమారుడు సంజయ్ గాంధీ తన యవ్వనం నుండి రాజకీయాలపై ఆసక్తిగా ఉన్నారు.విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత రాజకీయాల్లో చురుకుగా మారారు. ఎమర్జెన్సీ తర్వాత 1977 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలోని అమేథీ నుంచి తొలి ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారు. అయితే 1980లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ అమేథీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కానీ అతను 23 జూన్ 1980న విమాన ప్రమాదంలో మరణించారు.

**రాజీవ్ గాంధీ:**

దేశ మాజీ ప్రధాని, రాజీవ్ గాంధీ తన తమ్ముడు సంజయ్ గాంధీ మరణానంతరం 1981లో అమేథీలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అయితే ఆ తర్వాత 1984లో ఇందిరాగాంధీ హత్య తర్వాత ఆయన పార్టీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రధానమంత్రి పదవిని చేపట్టారు. అదే సమయంలో, ఇందిరా గాంధీ హత్య తర్వాత, దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ భారీ మెజారిటీని సాధించింది. ఇది నేటికీ రికార్డు. అయితే 1991లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఉండగా తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు.

**మేనకా గాంధీ:**

1984 సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగా ప్రత్యేక పార్టీని స్థాపించడం ద్వారా మేనకా గాంధీ తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1984 సార్వత్రిక ఎన్నికల్లో ఆమె సంజయ్ గాంధీ నియోజకవర్గం అయిన అమేథీ నుంచి పోటీ చేశారు. ఆ తర్వాత 1989లో యూపీలోని పిలిభిత్ నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు.

**సోనియా గాంధీ:**

సోనియా గాంధీ తన భర్త రాజీవ్ గాంధీ హత్య తర్వాత చాలా సంవత్సరాల తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1997లో కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. దీని తరువాత, ఆమె 1998 సంవత్సరంలో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. 1999లో కాంగ్రెస్ కంచుకోటగా భావించే అమేథీ లోక్‌సభ స్థానం నుంచి ఆమె తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు. అమేథీ తర్వాత, 2004లో అమేథీ సీటును వదిలి రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. ఆమె ఈ స్థానం నుంచి 2024 వరకు పార్లమెంటు సభ్యురాలిగా కొనసాగారు.

**వరుణ్ గాంధీ:**

గాంధీ కుటుంబ సభ్యులు, సంజయ్ గాంధీ కుమారుడు వరుణ్ గాంధీ 2004 సంవత్సరంలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 2004లో పిలిభిత్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత యూపీలోని సుల్తాన్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిన ఆయన పార్లమెంట్‌కు చేరుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సుల్తాన్‌పూర్ నుంచి ఆయన టికెట్‌ను బీజేపీ రద్దు చేసింది.

**రాహుల్ గాంధీ:**

రాహుల్ గాంధీ తన మొదటి ఎన్నికల్లో 2004లో కాంగ్రెస్ సంప్రదాయ స్థానమైన అమేథీ నుంచి పోటీ చేశారు. అతను ఈ స్థానం నుండి మూడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. కానీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. 2019 లో అతను అమేథీ, వాయనాడ్ నుండి ఎన్నికలలో పోటీ చేశారు. అతను అమేథీ నుండి ఓడిపోయారు. కానీ వయనాడ్ నుండి ఎన్నికలలో రికార్డు సంఖ్యలో ఓట్లతో గెలిచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ యూపీలోని రాయ్‌బరేలీ తోపాటు వాయనాడ్ లోక్‌సభ స్థానాల నుండి పోటీ చేసి రెండు స్థానాలను గెలుచుకున్నారు. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు.

**తాజాగా ప్రియాంక గాంధీ:**

2024 ఎన్నికల నాటికి ప్రధాని మోదీకి ధీటుగా సమాధానం ఇవ్వగల బలమైన నేతగా ప్రియాంక మారారు. మాటల మాంత్రికురాలిగా, వ్యూహకర్తగా, ప్రజలను ఆకర్షించే ప్రసంగాలతో ప్రచారంలో తనదైన ముద్ర వేశారు.

ఈ క్రమంలోనే కేరళ వయనాడ్ ఉపఎన్నిక బరిలో నిలిచారు. తన సోదరుడు రాహుల్ గాంధీ 3.64 లక్షల ఓట్ల మెజార్టీని దాటేసి చారిత్రాత్మక విజయాన్ని అందుకున్నారు.

## అదానీకి సెబీ షాక్..
## లంచాలు ఇచ్చిన అభియోగాలపై విచారణ చేపట్టిన సెబీ

సెబీ ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. అలాగే, షేర్ల ధరలను ప్రభావితం చేయగలిగే సమాచారాన్ని తప్పనిసరిగా వెల్లడించాలన్న నిబంధనలను అదానీ గ్రూప్ ఉల్లంఘించిందా? అన్న కోణంలో విచారిస్తున్నది. లంచం ఆరోపణలపై అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తు సమాచారాన్ని సమగ్రంగా వెల్లడించడంలో అదానీ గ్రీన్ ఎనర్జీ విఫలమైందా? అన్న విషయాన్ని తెలుసుకోవాలని స్టాక్ ఎక్స్‌చేంజ్ అధికారాలను సెబీ కోరినట్లు సమాచారం. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను సెబీ ఈరోజు ఆదేశించింది.

## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్..
## త్వరలో ఖాతాల్లోకి : సీఎండీ

**సింగరేణి :** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్ సిటీ తాగునీటికి 20 టీఎంసీల గోదావరి జలాలు - రేవంత్ రెడ్డి

కొండపోచమ్మ , మల్లన్న సాగర్ ప్రాజెక్టు ల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచించారు. వచ్చే నెల ఒకటో తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల గోదావరి జలాలు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

**వచ్చే నెల ఒకటో లోగా టెండర్లు**

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొండపోచమ్మ , మల్లన్న సాగర్ ప్రాజెక్టు ల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచించారు. వచ్చే నెల ఒకటో తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.

# త్వరలో రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు.. మంత్రి శ్రీధర్ బాబు

500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడనే వివరాలతో గ్రామాల్లో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాలతో లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలన్నారు. రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యేవిధంగా చూడాలని, రైతులకు ఎక్కడా కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామన్నారు.

ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి కక తప్పు చేయని నరేందర్ రెడ్డికి శిక్ష : కేటీఆర్

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి కక్ష పూరిత వైఖరి కారణంగా చేయని తప్పుకు కొడంగల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జైల్లో శిక్ష అనుభవిస్తున్నారని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చర్లపల్లి జైల్లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

పేద, గిరిజన, బలహీన వర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి జైలు పాలైన నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైల్లో పరామర్శించామని చెప్పారు. నరేందర్ రెడ్డిని కలిసినప్పుడు ఆయన తన గురించి కాకుండా 30 మంది అమాయక రైతులను విడిపించాలని కోరినట్లు తెలిపారు. అందుకు ఆయనకు అభినందనలు తెలుపుతున్నానని కేటీఆర్ అన్నారు. కొడంగల్ లో దళిత, గిరిజన, బహుజన భూములు గుంజుకొని అక్కరలేని ఫార్మా విలేజ్ ను రుద్దుతున్నారని, వారికోసం పోరాటం చేయండని చెబుతూ నరేందర్ రెడ్డి కోరారని కేటీఆర్ చెప్పారు.

**తప్పు చేయకుండానే జైలులో మగ్గుతున్న అమాయకులు..** తప్పు చేయకుండానే ముప్పయి మంది రైతులు జైలులో మగ్గుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలు నుంచి చర్లపల్లి జైలు వరకు తప్పు చేయని అమాయకులే ఉన్నారన్నారు. కొడంగల్ నుంచి కొండారెడ్డి పల్లె వరకు అరాచకాలు చేస్తున్న దుర్మార్గులు గద్దెనెక్కి కూర్చున్నారన్నారు. కొడంగల్ లో అర్ధరాత్రి పూట ఇళ్లపై పడి మహిళలు, పిల్లలపై అరాచాకలు చేస్తూ పేద రైతుల భూములు గుంజుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సీఎం సొంత ఊరు కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ 85 ఏళ్ల సాయిరెడ్డి మొన్నటి ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కోసం పనిచేశారని, కానీ ఆయన ఇంటికి అడ్డంగా గోడకట్టి తోవ లేకుండా చేశారని, ఆ క్షోభతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారని కేటీఆర్ వివరించారు.

**నియంతలు.. దుర్మార్గుల పాలనలోనే...** నియంతలు, దుర్మార్గుల పాలనలోనే ఇలాంటి సంఘటనలు చూస్తుంటామని కేటీఆర్ అన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నామని, ఎప్పుడైనా ఇలాంటి ఘటనల గురించి విన్నామా? అని ప్రశ్నించారు. సొంత ఊరు, సొంత నియోజకవర్గమైతే ఆయన సామ్రాజ్యమా, ఆయన చక్రవర్తి? వెయ్యి ఏళ్లు బతకటానికి వచ్చారా? అంటూ నిలదీశారు. సొంత ఊరు, సొంత నియోజకవర్గమైతే ఆయన ఆడింది ఆట, పాడింది పాట అంటే కుదరదని, మీలాంటి వాళ్లు చాలా మంది కొట్టుకుపోయారని, మీ పరిస్థితి అంతే అని అన్నారు. మీ కన్నా పెద్ద పెద్ద నియంతలు కూడా కొట్టుకుపోయారన్నారు.

**పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉంది...** అధికారం ఉంది కదా అని విచ్చలవిడిగా దౌర్జన్యం చేస్తూ సాయిరెడ్డి, గురువా రెడ్డి లాంటి వాళ్లు ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేశారని కేటీఆర్ అన్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరుతో దౌర్జన్యాలు, పేద, గిరిజన రైతుల కుటుంబాల మీద అర్ధరాత్రి బందిపోట్ల మాదిరిగా పోలీసులు దాడి చేస్తున్నారని ఆరోపించారు. సొంత గ్రామంలో చేస్తున్న అరాచకాల పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

**నరేందర్ రెడ్డి ధైర్యంగా ఉన్నారు...** తమ పార్టీ నేత నరేందర్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నారని, పేదలు, గిరిజన రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరినట్లు కేటీఆర్ చెప్పారు. మహబూబాబాద్‌లో తాము చేపట్టనున్న ధర్నా బాగా చేయాలంటూ తమకు ఉత్సాహానిచ్చారన్నారు. మీ వెనుక కేసీఆర్ ఉన్నారని, తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుందని చెప్పారు. జైలులో ఉన్నవారు బయటకు వస్తారని, రేవంత్ రెడ్డి మళ్లీ రాజకీయ జీవితం లేకుండా చేసే బాధ్యత మీపై ఉందన్నారు.

# తెలంగాణలో ప్రజా తిరుగుబాటు ఖాయం.. బండి సంజయ్

- కాంగ్రెస్ సర్కార్ పై బీజేపీ యుద్ధం
- మహారాష్ట్రలో పట్టిన గతే తెలంగాణలోకాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ
- మహారాష్ట్రలో కాంగ్రెస్ అబద్దాలను జనం ఛీకొట్టారు
- మోదీ అభివృద్ధి మంత్రం పనిచేసింది కులగణన పెద్ద బోగస్
- పెన్సిల్ ఫారాలు నింపి.. పెన్నుతో సంతకం తీసుకోవడమేంది
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ :** తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రమే పనిచేసిందని, గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు బీజేపీ కూటమికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని, ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ మునిగిపోతున్నాయన్నారు. ఇండియా కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలు కాబోతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవసరం బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూల్చుకుంటారన్నారు. తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీ డబ్బు సంచులు తీసుకెళ్లి మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేశారన్నారు.

అబద్దాలు, డబ్బుతో గెలవాలని చూశారని, కానీ అవేమీ పని చేయలేదన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాల వైఫల్యాలే మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి ప్రధాన కారణమన్నారు.

ఆయా రాష్ట్రాల్లో ఒక్క హామీని అమలు చేయకుండానే అన్నీ చేసినట్లుగా కోట్లాది రూపాయల యాడ్స్ ఇచ్చి అబద్దపు ప్రచారం చేయాలని చూసినా జనం నమ్మలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రలో తిష్టవేసి పోలింగ్ బూత్ ల వారీగా ప్రచారం చేసినా పట్టించుకోలేదన్నారు. వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ కూటమిని చావు దెబ్బ కొట్టారని, మహారాష్ట్ర ప్రజలకు హ్యాట్సాఫ్ అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి పైసలల్లేవని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ సొమ్మును తీసుకుపోయి మహారాష్ట్రలో ఎలా ఖర్చు చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రస్తుతం గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్క పని కావడం లేదని, ఎమ్మెల్యేలు కూడా అసంతృప్తితో ఉన్నారని, అందుకే ఆ పార్టీలో లుకలుకలు రాబోతున్నాయన్నారు.

**కులగణన పెద్ద బోగస్...** కులగణన ఫారంలపై పెన్సిల్‌తో రాస్తున్నారని, పెన్నుతో సంతకం తీసుకుంటున్నారన్నారు. ఎందుకంటే పెన్సిల్ తో రాస్తే తరువాత కాంగ్రెస్ పార్టీ తనకు అనుగుణంగా మార్పు చేసుకోవాలనుకుంటోందన్నారు. అందుకే ప్రజలు సహకరించడం లేదని, చాలా చోట్ల నిలదీస్తున్నారు. ఈవీఎంలపై ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ఈవీఎంలు మా చేతుల్లో ఉంటే జార్ఖండ్ లో బీజేపీ గెలిచేది కదా అని, గతంలో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎట్లా గెలిచిందన్నారు. ఇలాంటి ఆరోపణలను జనం నమ్మరని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదన్నారు.

# డిసెంబర్ 8 నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**హైదరాబాద్ :** తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరార య్యాయి. డిసెంబర్ 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈ నియామక ర్యాలీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఈ ర్యాలీలు జరగనున్నాయి. ఈ నియామకాల్లో భాగంగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్,అ గ్నివీర్ క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ కేటగిరీల్లో భర్తీలు చేయనున్నారు. తెలంగా, ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరి( కరైకల్-యానాం ) మహిళా మిలటరీ పోలీస్ అభ్యర్థులు.. 2024 ఫిబ్రవరి 12వ తేదీ నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం అవసరమైన అన్ని డాక్యుమెంట్లను తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగుతుందని అధికారులు తెలిపారు. నియామక ర్యాలీలో ఉత్తీర్ణత సాధించడానికి సాయం చేస్తామని ఎవరైనా చెబితే నమ్మ వద్దని సూచించారు. మోసపూరిత ట్వీట్లు, మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే.. రిక్రూట్‌మెంట్ కార్యాలయానికి చెందిన ఫోన్ నంబర్లు 040-27740059, 27740205 సంప్రదించాలని సూచించారు.

# మహారాష్ట్రలో ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

## బైంసాలో బిజెపి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 23 :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన చోట మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైందని నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర లో ఎన్డీఏకి కూటమి భారీ ప్రభంజనం సృష్టించడంతో బైంసాలోని ఎస్. ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీలో టపాసులు పేల్చి, సంబరాలు జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వ హాయంలో మహారాష్ట్రలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు.లాడ్ కీ బహిన్ పథకంతో 60 సంవత్సరాలు లోపు ప్రతి ఆడపడు చుకు మహారాష్ట్రలో నెలకు 1500 రూపాయలు ఇచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాని దేనన్నారు. మహాలక్ష్మి,పథకం ఇస్తానని గద్దెనెక్కి, ఇప్పటికీ ఆడపడుచులకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు.తెలంగాణలో ఏదో సాధించామని ఎన్నికల ప్రచారంలో తెలంగాణ మంత్రులు, ముఖ్యమంత్రి, అధికార పార్టీ నాయకులు తిరిగినా, వారి మాటలను నమ్మకుండా ప్రజలు బిజెపి కూటమికి పట్టం కట్టారన్నారు. విజయోత్సవ సంబరాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా, బైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు సోలాంకి భీమ్ రావ్, శివాజీ పటేల్,



బాజీరావ్ పటేల్, వెంగల్ రావ్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ఎం పి టి సి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ విజయంతో కాంగ్రెస్ కు పునర్ వైభవం

- జారండ్ లో రెండోసారి ఇండియా కూటమి విజయం
- వచ్చే ఎన్నికల్లో మోడీ ఓటమి ఖాయమైంది
- మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి
- ప్రియాంక గాంధీకి ప్రత్యేక అభినందనలు
- పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 23 :**వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం రాబోతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ భారీ విజయం వైపుగా దూసుకెళ్తున్నందుకు ఆమెకు రాజేందర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జార□ండ్ రాష్ట్రంలో రెండోసారి ఇండియా కూటమి అధికారంలోకి రావడం హర్షనీయమని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి ఇండియా కూటమిని గెలిపిం చారని తెలిపారు. ఇండియా కుటుంబంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లు వేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కరిష్మా వల్లే జార□ండ్లో ఇండియా కూటమి విజయం సాధించిందని పేర్కొన్నారు.మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నామని, మహారాష్ట్రలో లాడ్లీ బెహనాతో పాటూ అన్నీ స్కీమ్ లు తూచ్ అనకుండా తూచా తప్పకుండా అమలు చేయాలని ఎన్డీఏ పక్షాలను కోరారు. కాంగ్రెస్ పార్టీ, ఇండి యా కూటమి ఓటమికి గల కారణాలపై సమీక్షించుకుం టామని పేర్కొ న్నారు. గ్రౌండ్ లెవెల్ లో మరింత కష్టపడి పనిచేసి తిరిగి మహారాష్ట్రలో ప్రజల ఆమోదం పొందుతా మని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఓడిపోవడం ఖాయమని, తిరిగి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓటమిపై పార్టీ అధిష్టానం సమీక్షిస్తుందని, అందుకు గల కారణాలను విశ్లేషించి పార్టీ పునర్వైభవానికి ప్రత్యేక కృషి చేస్తుందని చెప్పారు. గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే అంశాలపై అధిష్టానం చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులు చేస్తుందని పేర్కొన్నారు.తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలో దిగిన ప్రియాంక గాంధీ వాయనాడు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి దాదాపు 3 లక్షల పైగా మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఇది దేశ రాజకీయాలనే కీలక మలుపు తిప్పబోతుందని, కాంగ్రెస్ పార్టీలోనే పెద్ద ఎత్తున జోష్ నింపబోతున్నదని ఆనంద వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లేనని, రోజురోజుకు ఆదానీ అవినీతి వ్యవహారం, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుండడం వల్ల ప్రధాని మోదీ ప్రజల్లో పలుచన అవుతున్నారని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.ఆదానీ అవినీతి వ్యవహారాల వల్ల అంతర్జాతీయంగా దేశానికే చెడ్డ పేరు వస్తుందని, ఆదానీని ప్రధాని వెనకేసుకు రావడం సరైంది కాదని పేర్కొన్నారు. దీనిపై గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామని రాజేందర్ రావు పేర్కొన్నారు.

# మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన మహారాష్ట్ర ప్రజలు





- మహారాష్ట్రలో డబుల్ ఇంజన్ సర్కార్
- ప్రజలు కాంగ్రెస్ కంటే బిజెపితోనే అభివృద్ధి చెందుతుందని తెలుసుకున్నారు

**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 23 :**భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భం గా భారతీయ జనతా పార్టీ జగిత్యాల ఆధ్వర్యంలో స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్య రాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ...ఎంవిఏ యొక్క బూటకపు వాగ్దానాలను తిరస్కరించినందుకు మరియు అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం బీజేపీ మహాయుతి కూటమి యొక్క దార్శనికతను ఎంచుకున్నం దుకు మహారాష్ట్ర ప్రజలకు అభినందనలు. ఈ నిర్ణయా త్మక విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ నేతృత్వం లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై ప్రజల అచంచలమైన విశ్వాసాన్ని నిదర్శనగా నిలుస్తుంది, ఇది నిరంతరంగా శూన్య వాక్చాతుర్యం కంటే పురోగతి మరియు వృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది.కాంగ్రెస్ దశాబ్దాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఫలితాలు స్పష్టమైన ఆదేశం మరియు సంపన్నమైన మరియు సమ్మిళిత మహారాష్ట్ర నిర్మాణానికి బిజెపి నిబద్ధతకు బలమైన ఆమోదం. ఈ చారిత్రాత్మక క్షణం అభివృద్ధి మరియు సుపరిపాలనతో నడిచే భవిష్యత్తు కోసం ఆకాంక్షించే ప్రజలకు చెందినది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, సీఎం ఏక్నాథ్ షిండే, ఏకనాథ సంభాజీ షిందేకి అభినందనలు. డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్ మరియు అజిత్ పవార్ మరియు అంకితభావంతో ఉన్న బీజేపీ మహారాష్ట్ర మహాయుతి కార్యకర్తలు వారి అవిశ్రాంత ప్రయత్నాల వల్ల ఇది సాధ్యమైంది,మరియు మహారాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, పట్టణ ఇంచార్జ్ మ్యాదరి అశోక్,జగిత్యాల్ పట్టణ మాజీ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,సిరికొండ రాజన్న, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు రాజేందర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు దూరిశెట్టి మమత మరియు మహిళా మోర్చా నాయకురాలు భారతీయ జనతా పార్టీ పట్టణ మరియు జగిత్యాల నియోజకవర్గం పదాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం



## మున్సిపల్ కమిషనర్ మోహన్

**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 23 :**నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు దుకాణాలలో మున్సిపల్ అధికారులు సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. నిషేధి త ప్లాస్టిక్ వినియోగిస్తున్న పలు దుకాణాల యాజమాను లకు 4 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం నిషేధించిందని, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జూట్ బ్యాగులను వాడాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ విష్ణు, ముజీబ్, అశోక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైన ఇల్లు

- కట్టుబట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం
- ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల ఆవేదన



**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 23 :**జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో సారా గంగారెడ్డి ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది.ఇంట్లో ఉన్న విలువైన వస్తువులతో పాటు నగదు బట్టలు పూర్తిగా ఖాళీ బుడిదయ్యాయి. ఎవరికి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు గ్రామస్థులు. విలువైన వస్తువులతో పాటు నగదు మొత్తం కాలిపోవడంతో కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని రోదించడంతో పలువురు కంటతడి పెట్టుకున్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి




**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 23 :**ముధోల్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం పై శనివారం శిక్షణ తరగతుల నిర్వహించారు, ప్రముఖ వ్యక్తిత్వ కనీస నిపుణుడు వాడేకర్ లక్ష్మణ్ ఇంపాక్ట్ ట్రైలర్ మాట్లాడుతూ విద్యార్థుల కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని ఉన్నంత శిఖరాలు చేరుకోవాలని అన్నారు ఉత్తమమైన ఆలోచనతో చదివి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని అని అమ్మ నాన్న అలాగే చదువు చెప్పిన గురువు పేర్లు నిలబెట్టాల ని పేర్కొన్నారు

## జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అర్జీయుకేటి వాకథాన్

### జిల్లా ఎస్పీ జానకి షర్మిల




**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 23 :**బాసర అర్జియూకేటి లో శనివారం ఉదయం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వైస్ చారన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ వాకథన్ నిర్వహించారు అర్జీకి యూకేటీని దత్తత తీసుకున్న నేపథ్యంలో విద్యార్థులతో కలిసి జిల్లా ఎస్పీ శాతవాహన గ్రౌండ్ నుండి ఎకో పార్క్ వరకు మార్నింగ్ నిర్వహించారు ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని , చదువులో రాణించాలని సూచించారు

## జాతీయ రహదారిపై టైల్స్ లోడ్ తో వెళ్తున్న లారీ బోల్తా



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 23 :**బైంసా మండలంలోని మాటేగం గ్రామం సమీపంలో గుజరాత్ నుంచి విజయవాడకు టైల్స్ లోడ్ తో వెళ్తున్న లారీ శనివారం బైంసా-నిర్మల్ జాతీయ రహదారిపై వంతెనలను ఢీకొని బోల్తా పడింది అంతేనా మధ్య బోల్తా పడడంతో రాకపోకలు అంతరాయం ఏర్పడింది దీంతో బాసర ముధోల్ వైపు వెళ్లే వాహనాలు కుంటాల మండ లంలో అర్లీ ఎక్స్ రోడ్ నుంచి బైంసా వరకు వచ్చే వాహనా లును మధ్యగం నుంచి చింతలపూడి మాగం మీదుగా బైంసాకు వెళ్లేందుకు పోలీసులు దారి మళ్లించారు.

## ప్రొసీడింగ్ కాపీ అందజేత



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 23 :**నర్సాపూర్ మండలంలోని చాక్ పెల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి సుమారు 66 లక్షల రూపాయల పి ఆర్ రోడ్డు పనులను చాక్పెల్లి గ్రామ మాజీ సర్పంచ్ మక్బూల్, అంద జేయడం జరిగింది.నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి మాకబుల్ , మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం గౌసోద్దీన్, అసిఫ్, హజీమ్, ప్రవీణ్ పటిల్ తదితరులు ఉన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
ఆదివారం 24నవంబర్ 2024

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 23 :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గతంలో కలిసి జగిత్యాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజురు చేయాలని కోరగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపా రు. జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు,రెవెన్యూ అధికారులు జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లి మెయిన్ రోడ్డు పైన ఉన్న 25 ఎకరాల భూమి సర్వే చేసి కాంటూరు మ్యాప్ తో సహా, చల్ గల్ వాలంతరి స్థలాన్ని సైతం విద్యాశాఖ కార్యదర్శికి పంపించడం జరిగిందని. రెండింటి లో ఒకచోట నిర్మించడానికి దాదాపు 100 కోట్ల పైన ఖర్చుపెట్టి నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసిన రేవంత్ రెడ్డికి జగిత్యాల నియోజకవర్గ,జిల్లా ప్రజల పక్షాన హృదయపూ ర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జగిత్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

# పలు గ్రామాలను దత్తత తీసుకోవాలని నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థను పంపించిన సీతక్క



**ములుగు బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 23 :**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం, బుస్సాపూర్ గ్రామ సమీపం లో గల లక్నవరం జలాశయం, మూడవ ఐల్యాండ్ నందు నిర్మాణ్ గ్రామీణ భారత్ యాత్ర అనే స్వచ్ఛంధ సంస్థ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభి వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.గిరిజన ప్రాంతాల్లో వెనుకబడిన పేద ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ వచ్చిన నిర్మాణ్ గ్రామీణ భారత్ యాత్ర స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాని, ప్రతి పేద కుటుంబం ఆర్థిక పురోగతిని సాధించ డమే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు తరలి వచ్చి గ్రామాలను దత్తత తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లా పూర్తిగా గిరిజన ప్రజల ప్రాంతం అని, చాలా వెనుకబడిన ప్రాంతం అని, కావున ప్రతి ఒక్క స్వచ్ఛంద సంస్థ సహాయ సహకారాలతో ములు గు జిల్లాను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అని అన్నారు. అందులో భాగంగా నిర్మాణ్ గ్రామీణ భారత్ యాత్ర అనే స్వచ్ఛంద సంస్థ ములుగు జిల్లా, గోవిందరావుపేట మండలంలోని ఎల్బీ నగర్ గ్రామాన్ని సందర్శించి, ఆ గ్రామాలను దత్తత తీసుకుని, గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుని, సమస్యల ను పరిష్కరించి, పేద ప్రజలను ఆర్థికంగా ఎలా అభివృద్ధి చేయాలి అనే ఉద్దేశంతో ముందుకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే దత్తత తీసుకున్న గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు జీవనాధారంగా యువత కు ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్యతను అభివృ ద్ధి చేయాలని, మహిళలకు కుట్టు మిషన్లు, పేపర్ ప్లేట్స్ తయారు చేసే యంత్రాలు, వ్యవసాయం ఎక్కువ ఉన్నం దున రెండో పంట కోసం సాయిల్ టెస్ట్ చేయించాలని, అలాగే మంచి నీరు అందించేలా మంచినీళ్ళ ట్యాంకు కల్పిస్తామని, కొందరికి వారి యొక్క నైపుణ్యతను బట్టి బర్ల ఫారం, కోళ్ల ఫారంలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజల కు జీవనాధారం కల్పించేలా చర్యలు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల మీద యువతకు అవగాహన కల్పిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అని చెప్పడం చాలా సంతోషం గా ఉందన్నారు. మా ములుగు ప్రాంతం చాలా వెనుకబడి న ప్రాంతం అందుకే పెద్ద, పెద్ద వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు అందరూ మా ములుగు లోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, జిల్లా మండల అధికార యంత్రాంగం, అలాగే ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండ ల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్క పిల్లలకు బారసాల





**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 23 :**మనుషుల మధ్యనే ప్రేమలు కరువు అవుతున్న ఈ ఆధునిక కాలంలో కుక్క పిల్లలకు బారసాల నిర్వహించిన ఘటన జగిత్యాల జిల్లాలోని మెట్టుపల్లి పట్టణంలో చోటు చేసుకుంది.జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ లో నివాసముంటున్న రాపెల్లి వినోద్ - లావణ్య దంపతులు సంవత్సరం క్రితం నుండి షీజూ జాతికి చెందిన కుక్క పిల్లను డైసీ అనే పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. వాళ్ళ పిల్లలతో పాటుగా డైసిని కూడా కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారు. ఈ మధ్యనే ఈ కుక్క నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. మనుషుల లాగానే కుక్క పిల్లలకు కూడా చుట్టాలను, ఇరుగు పొరుగు వారిని పిలిచి కొత్త బట్టలు తొడిగి నామకరణ మహోత్సవం నిర్వహించారు. దానితో పాటు అందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు.



## ప్రత్యేక పూజలు చేసిన జాన్సన్ నాయక్

నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 23 :పెండి మండలంలోని అంకెన గ్రామంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు 7 వ వార్షికోత్స వం సందర్భంగా శనివారం ఉదయం దేవాలయంలో శ్రీ రాజా రాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ఆలయ ఆయన ప్రత్యేక పూజలు చేశారు ప్రజలు సుఖశాంతులతో ఉండేలా జీవించాలని స్వామివారికి పూజలు జాన్సన్ నాయక్ వెల్లడించాడు.

## రాత్రి నిద్రకు ముందు పాదాలను మసాజ్ చేస్తే ఏం జరుగుతుందో తెలుసా..?

మనం అప్పుడప్పుడు శరీరానికి మసాజ్ చేయిస్తుంటాం. ఇంట్లో కూడా సొంతంగా శరీర భాగాలకు మర్దనా చేసుకుంటాం. అయితే వాస్తవానికి శరీరం మొత్తానికి లేదా శరీరంలో కొన్ని భాగాలకు మర్దనా చేయడం వల్ల ఎంతగానో మేలు జరుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం మసాజ్ అనేది శరీరానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. అందుకనే చాలా మంది మసాజ్ చేయించుకునేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే రాత్రి నిద్రకు ముందు పాదాలకు మసాజ్ చేయడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. పాదాలకు మసాజ్ చేయడాన్ని ఆయుర్వేదంలో పాద అభ్యంగ అంటారు. రాత్రిపూట ఇలా పాదాలకు మసాజ్ చేయడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

రాత్రి పూట పాదాలకు ఏదైనా ఆయిల్తో మసాజ్ చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా శరీరంలోని వాత, పిత్త, కఫ దోషాలు సమతుల్యం అవుతాయి. ఆయుర్వేద ప్రకారం ఈ మూడు దోషాల్లో వచ్చే మార్పుల వల్లే మనకు అనేక రోగాలు వస్తాయి. కనుక రాత్రిపూట పాదాలకు మసాజ్ చేస్తే శరీరంలోకి శక్తి ప్రవహిస్తుంది. దీంతో ఆ మూడు దోషాలు సమతుల్యం అవుతాయి. మనకు ఉండే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. పాదాలకు మర్దనా చేసేందుకు మీరు మీ ఇష్టం వచ్చిన ఆయిల్ను ఉపయోగించుకోవచ్చు. నువ్వుల నూనె, కొబ్బరినూనె, ఆవ నూనె, బాదంనూనె లేదా ఇతర హెర్బల్ ఆయిల్స్ను వాడవచ్చు.రాత్రిపూట పాదాలకు మర్దనా చేయడం వల్ల శరీరంలో కొన్ని నాడులు ఉత్తేజితం అవుతాయి. దీంతో శరీరంలోకి శక్తి ప్రవేశిస్తుంది. ఫలితంగా మరుసటి రోజు యాక్టివ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం అనేది ఉండదు. ఎంత పనిచేసినా నీరసం, అలసట అనేవి రావు. శరీరం శక్తిని సక్రమంగా ఉపయోగించుకుంటుంది. దీంతో రోజంతా యాక్టివ్గా ఉంటారు. రాత్రిపూట పాదాలకు మసాజ్ చేయడం వల్ల బాడీ రిలాక్స్ అవుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.



చక్కగా నిద్రపడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ముఖ్యంగా పాదాలకు మర్దనా కోసం మీరు లావెండర్ నూనెను ఉపయోగించవచ్చు. దీంతో శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది.

## ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 23 :**జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శనివారం సత్యసాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 99 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. సత్య సాయిబాబా ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు సత్య సాయిబాబా మహిళలను వివరించి అనంతరం అన్న ప్రసాదం పంపిణీ చేశారు

## ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్న కానిస్టేబుల్



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 23 :**నర్సాపూర్ జి మండల పోలీస్ స్టేషన్లో ఎదురు నిర్వహి స్తున్న కానిస్టేబుల్ కృష్ణ చేవాన్ జిల్లా పరిషత్ పాఠశాలను శనివారం దత్తత తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జానకి షర్మిల స్ఫూర్తితో పాఠశాలను దత్తత చేసుకోవడం జరిగిందని తెలిపారు పాఠశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించ డానికి ముందుంటామని అన్నారు.

## ఆలయాలపై దాడులు చేసేవారిని కఠినంగా శిక్షించాలి- కొత్తకోట శివానంద స్వామి



**వనపర్తి ప్రతినిధి (మనవెలుగు) నవంబర్ 23 :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా షాద్ నగర్ పట్టణం జానంపేట శివాలయంలో జరిగిన ఆలయ దాడికి నిరసనగా షాద్నగర్ పట్టణంలో బజరంగ్దళ్ ,హిందూ వాహిని ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణ కేంద్రంలో కొత్తకోట శివానంద స్వామి నిరసన తెలపడం జరిగింది. ముందుగా శివాలయాన్ని కొత్తకోట శివానంద స్వామి బజరంగ్దళ్ సుభాష్ , పాలమూరు ఎంపీ డీకే అరుణ సందర్శించారు. శివాలయం పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అనంతరం హిందూ ధార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని పట్టణంలోని ఏసీపీకి వినతి పత్రం అందించినట్లు పేర్కొన్నారు.

## బిజెపి కార్యాలయంలో సంబరాలు



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 23 :**మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో శనివారం నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకు న్నారు పేర్చి ఒక్కొక్కరు స్వీట్లు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి రాష్ట్ర నాయకులు రావుల రామ్ నాథ్ ప్రధాన కార్యదర్శి సోమా రాజేశ్వర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరవింద్, భూమ య్య తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 23 :**కుబీర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు యశోద భాయి అనే మహిళ ఇంటివల్ల వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తుం డగా పాముకాటుకు గురైన మృతి చెందింది విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్య సభ్యులు మోహన్ రావు పటేల్ శనివారం వారి కుటుంబానికి సభ్యులను పరామ ర్శించి పగడ సానుభూతిని తెలిపారు తన వంతు సహా యంగా 10 వేల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్ పుష్పాల లింగం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

విదేశీ విహారానికి ఖాతాలో డబ్బులు, వాలెట్‌లో క్రెడిట్ కార్డులు ఉంటే సరిపోదు. అనుక్షణం రక్షణనిచ్చే ప్రయాణ బీమా ఉండాలి. క్లయిమ్ చేయాల్సి రాకపోతే మంచిదే! కానీ, అవసరానికి బీమా లేకపోతేనే అసలు సమస్య. ఏ చిక్కులు లేకుండా విహారం చక్కగా సాగాలంటే బీమా ఉండాలి. చాలామంది ప్రయాణ బీమాను తేలికగా తీసుకుంటారు. కానీ, అత్యవసర పరిస్థితిల్లో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. విదేశాల్లో వైద్యం చాలా ఖరీదు. బీమా తోడుగా ఉంటే తప్ప ఆ ఖర్చులు భరించలేం. అందుకే కొన్ని షెంజన్ దేశాలు ట్రావెల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేశాయి.

# బీమాతో వెళ్లి.. ధీమాగా రండి

ఎవరు తీసుకోవచ్చు?
ఆరేళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల పెద్దలూ ప్రయాణ బీమా తీసుకోవచ్చు.
బీమాల్లో సిల్వర్, గోల్డ్, ప్లాటినమ్ రకాలు ఉంటాయి. వేటి ప్రత్యేకతలు వాటివి.

పరిశీలించాల్సినవి
ఒకసారికే కాదు అనేకసార్లు ప్రయాణానికీ కవరేజీ లభించే పాలసీలూ ఉంటాయి.
ప్రయాణ బీమా పాలసీల గడువు ఒక రోజు నుంచి రెండేళ్ల వరకు ఉంటుంది.
పర్యటిస్తున్న దేశం, అక్కడ వైద్యానికయ్యే ఖర్చు వివరాలు తెలుసుకొని బీమా చేయాలి. బీమా మొత్తాన్ని బట్టి ప్రీమియం ఉంటుంది.
సాధారణ ప్రయాణ బీమా ప్రీమియం ప్రయాణ ఖర్చులో 5 నుంచి 8 శాతంగా ఉంటుంది. సాహస క్రీడల్లో పాల్గొనే పనైతే.. ప్రత్యేక పాలసీ తీసుకోవాలి. ఇలాంటి బీమాలకు ప్రీమియం కూడా ఎక్కువే.

**ప్రయోజనాలు**
అనారోగ్యంతో ఆస్పత్రి పాలైతే.. చికిత్సకయ్యే ఖర్చంతా బీమా కంపెనీ భరిస్తుంది.
బ్యాగులు, బ్యాంక్ కార్డులు అపహరణకు గురైనా, పోగొట్టుకున్నా పరిహారం ఇస్తుంది.
పాస్‌పోర్ట్ పోతే.. కొత్త/ డూప్లికేట్ పాస్‌పోర్ట్ తీసుకునేందుకు అయ్యే ఖర్చు చెల్లిస్తుంది.
అనివార్య పరిస్థితుల్లో ప్రయాణం వాయిదా పడినా, విమానాన్ని అందుకోలేకపోయినా.. ఇలాంటి సమయాల్లో హెూటల్‌లో బస, భోజనం, మళ్లీ టికెట్ కొనుగోలుకు అవసరమయ్యే డబ్బును బీమా కంపెనీలు అందజేస్తాయి.
పాలసీదారు విదేశాల్లో మరణిస్తే.. మ ృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చులు బీమా సంస్థే భరిస్తుంది.



వీటికి వర్తించవు
ముందస్తు వ్యాధులకు పరిహారాన్ని ఇవ్వవు.
ఉగ్రవాదుల దాడి, భూకంపాలు, ప్రక ృతి విపత్తులు కలిగినప్పుడు పరిహారం రాదు.
పాలసీదారు ఆత్మహత్యకు పాల్పడితే పరిహారం లభించదు.
పాలసీ తీసుకునే ముందు వేటికి పరిహారం ఇస్తారు.. వేటికి ఇవ్వరు అనే విషయాలను స్పష్టంగా తెలుసుకోవాలి.

పాలసీ రద్దు
వివరాలు తప్పుగా నమోదు చేయడం, దాచి పెట్టినపుడు.
అంతర్జాతీయ నేరాలకు పాల్పడినపుడు.
క్రూయిజ్ లైనర్స్ బుకింగ్స్ ఆరు నెలల ముందు నుంచే మొదలవుతాయి. తీరా సమయానికి ప్రయాణించే పరిస్థితులు ఉండకపోవచ్చు..
టికెట్లు రద్దు చేస్తే నష్టం తప్పదు. ప్రయాణ బీమా ఉంటే నష్టం పూడ్చుకోవచ్చు.
గతంలో ప్రయాణ బీమాలు దంత వైద్యానికయ్యే ఖర్చులు ఇచ్చేవి కావు. ఇప్పుడు పోటీ పెరగడంతో పలు కంపెనీలు దంత సమస్యలకూ ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి.
విదేశీ విహారాల్లోనే కాదు.. స్వదేశీ ప్రయాణాల్లోనూ ప్రయాణ బీమాలు ఉన్నాయి.

# బ్రహ్మాండమాన్ అద్భుత ద్వీపాలు.. ఆహ్లాద తీరాలు



ఒకప్పుడు స్వతంత్ర సమరయోధులు బందీలక్కడ. ఇప్పుడు ప్రకృతి ఆరాధకులంతా బందీలే! సుందర తీరాల్లో కాలం కరిగిపోతుంది. అలల జడిలో మేను పరవశిస్తుంది. పచ్చదనంతో మనసు పులకరిస్తుంది. కొత్త జంటలు.. పాత స్నేహితులు.. విదేశీయులు.. ఎవరైనా ఒకటే! అక్కడ అడుగు పెట్టాక అండమాన్ అందాల్లో అందరూ చిక్కుకుపోవాల్సిందే! ఆ జాబితాలో మీరూ చేరాలనుకుంటున్నారా..? ఈ సుందర ద్వీపాల సమూహం గురించి తెలుసుకోండి. భారతదేశానికి పక్కగా.. బంగాళాఖాతంలో ఉన్న 572 ద్వీపాల సముదాయమే అండమాన్ అండ్ నికోబార్. ఇందులో జనాలు ఉన్న దీవులు సుమారు 32. పర్యాటకులను అలరిస్తున్నవి ఓ తొమ్మిది వరకూ ఉంటాయి. ఈ కేంద్రపాలిత ప్రాంతం మినీ ఇండియాను తలపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ తదితర భాషలు మాట్లాడేవాళ్లు కనిపిస్తారు. శతాబ్దాల కిందటే కొందరు రాజులు అండమాన్‌ను విడిది కేంద్రంగా మలుచుకున్నారు. చోళులు, మరాఠాలు ఈ దీవుల్లో కార్యకలాపాలు కొనసాగించారు. ఆంగ్లేయులు ఒక అడుగు ముందుకేసి ఈ దీవులను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. స్వతంత్ర సమరయోధులను బందీలు చేసి ఇక్కడికి తరలించేవారు. కాలాపాని జైలు నిర్మించడానికి ముందు.. రాస్, వైపర్ ద్వీపాల్లో బందీలను ఉంచేవారు. పరదేశీయుల పాలనలో భయాందోళనలు కలిగించిన ప్రాంతాలు ఇప్పుడు పర్యాటక కేంద్రాలుగా అలరిస్తున్నాయి.



**ఉదయం.. సాయంత్రం..**
అండమాన్ అనగానే ముందుగా గుర్తొచ్చేది కాలాపాని జైలే! భారత స్వతంత్ర సమరయోధులకు ఈ జైలులోనే కఠిన శిక్షలు విధించేవారు. 1906లో నిర్మించిన ఈ జైలు ఏడు విభాగాలతో నక్షత్రాకారంలో ఉండేది. ప్రస్తుతం మూడు మాత్రమే ఉన్నాయి. మ్యూజియంగా రూపుదిద్దుకున్న సెల్యులార్ జైలులో నాటి చరిత్రను కళ్లముందుంచే ఏర్పాట్లు చేశారు. స్వతంత్ర సమరయోధులను ఉంచిన గదులు, వారికి విధించిన శిక్షలు, ఉరి కొయ్యలు.. ఇలా అన్నీ చూడొచ్చు. ప్రతి రోజూ సాయంత్రం సౌండ్ అండ్ లైట్ షో నిర్వహిస్తున్నారు. జైలు గురించి, అక్కడ శిక్షను అనుభవించిన సమరయోధుల త్యాగాల గురించి వ్యాఖ్యానం సహా లైట్‌షో జరుగుతుంది. ఉదయం కాలాపానిలో కలియ తిరిగిన పర్యాటకులు.. సాయంత్రం ప్రత్యేక షోను తిలకించేందుకు మళ్లీ వస్తుంటారు.

**ఇలా చేరుకోవచ్చు**
విశాఖపట్టణం నుంచి అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి సింగిల్ స్టాప్ సర్వీసులు ఉన్నాయి. చెన్నై నుంచి నాన్‌స్టాప్ సర్వీసులు నడుస్తున్నాయి.
విశాఖపట్టణం, చెన్నై నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు నౌకలు కూడా నడుస్తాయి. అయితే ప్రయాణానికే మూడు, నాలుగు రోజుల సమయం పడుతుంది. అందుకే చాలామంది ప్రయాణికులు విమానయానానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.



**కడలి లోతుల్లో..**
సముద్ర క్రీడలకు అండమాన్ పెట్టింది పేరు. సర్ఫింగ్, స్కూబాడైవింగ్, స్నోర్కెలింగ్, బోటింగ్ తదితర క్రీడలు జోరుగా సాగుతాయి. స్కూబా డైవింగ్‌లో శిక్షణ ఇచ్చే సంస్థలూ ఉన్నాయి. పోర్ట్‌బ్లెయిర్, హేవ్‌లాక్ ద్వీపాల్లో జలక్రీడలు ఎక్కువ. స్కూబాడైవింగ్‌కు రూ.3000 నుంచి రూ.5000 వరకు ఛార్జి చేస్తారు. 45 నిమిషాల ప్రత్యేక శిక్షణ తర్వాత సముద్ర గర్భంలోకి తీసుకెళ్తారు. ఇక్కడ ఫిషింగ్ భలేగా ఉంటుంది. పర్యాటకులు సముద్రంలోకి వెళ్లి పట్టిన చేపలను మళ్లీ అందులోనే వదిలేయాలి. సముద్రంలో పది అడుగుల లోతులో నడుస్తూ వెళ్లడం విచిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది. పోర్ట్‌బ్లెయిర్, హేవలాక్ తీరాల్లో సీ-వాకింగ్ అవకాశం ఉంది.



**ఏ సంబంధం లేకుండా..**
అండమాన్‌కు వెళ్లిన పర్యాటకులకు మిగతా లోకంతో సంబంధం ఉండదు. కొత్త జంటలకైతే మరీనూ. వానాకాలం మరింత మంచి తరుణం. నిమిషాల వ్యవధిలో మేఘాలు కమ్ముకొస్తాయి. గంటల తరబడి ముసురు పట్టేస్తుంది. చలి గిలిగింతలు పెడుతుంది. ఇవేవీ లెక్క చేయకుండా తీరానికి తరలిపోతారు ప్రేమికులు. అలలొచ్చి పాదముద్రలను తీసుకెళ్లిపోతాయి. ఇక వారి లోకం వారిదే! పరుపుల్లాంటి ఇసుక తిన్నెలపై వాలిపోతారు. నిమిషాలు, గంటలు.. గడిచిపోతుంటాయి. ఊసులు పంచుకోవడానికి ఇంతకన్నా అనువైన చోటు ఏముంటుంది చెప్పండి. అందుకే హనీమూన్ అనగానే ఈ దీవి పేరు వినిపిస్తుంది. అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్, నీల్ ద్వీపం, హేవ్‌లాక్ ఐలాండ్‌లు ప్రేమయాత్రలకు చిరునామాగా నిలుస్తున్నాయి. భారీ రిసార్ట్‌లు హనీమూన్ జంటల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. టూర్ ఆపరేటర్లు ప్రత్యేక హనీమూన్ ప్యాకేజీలు కూడా నిర్వహిస్తున్నారు.

**సొంతంగా తిరిగేద్దాం**
అండమాన్‌లో ఒక ద్వీపం నుంచి మరో ద్వీపానికి ఫెర్రీలు, బోట్లలో ఎక్కువగా వెళ్తుంటారు. సీప్లేన్‌లోనూ విహరించవచ్చు. హెలికాప్టర్ సౌకర్యమూ ఉంది. అయితే ఇవి ఖర్చుతో కూడుకున్నవి. అందుకే చాలామంది ఫెర్రీలపై ప్రయాణానికే ఓటేస్తారు. దీవుల్లో విహారానికి రిక్షాలు, ట్యాక్సీలు ఉంటాయి. మోటర్‌బైక్‌లు అద్దెకు తీసుకోవచ్చు. వీటి అద్దె రూ.500 నుంచి రూ.1,000 వరకు ఉంటుంది. పోర్ట్‌బ్లెయిర్, నీల్, హేవ్‌లాక్ వంటి ద్వీపాల్లో అద్దెబైక్‌లు లభిస్తాయి.

**సుందర తీరాలు**
అండమాన్ అందమైన తీరాలకు పెట్టింది పేరు. ఒక బీచ్ నుంచి మరో బీచ్‌కు గంటల వ్యవధిలో బోట్లలో వెళ్లిపోవచ్చు. అండమాన్‌లో ప్రధాన బీచ్‌లివి..
భరత్‌పూర్ బీచ్
రాధానగర్ బీచ్
ఎలిఫెంట్ బీచ్
లక్ష్మణ్‌పూర్ బీచ్
కాలాపత్తర్ బీచ్
డిగ్లిపూర్ బీచ్

**ఎన్నెన్నో అద్భుతాలు**
**లైమ్‌స్టోన్ గుహలు :** బరతంగ్ దీవిలో లైమ్‌స్టోన్ గుహలు ప్రత్యేకమైనవి. ప్రక ృతి సిద్ధంగా ఏర్పడిన ఈ గుహల్లో విచిత్రాక ృతులు కళాఖండాల్లా కనువిందు చేస్తాయి. పోర్ట్‌బ్లెయిర్ నుంచి స్పీడు బోటులో బరతంగ్ చేరుకోవచ్చు. ఈ ప్రయాణంలో దట్టమైన అడవి, అక్కడ నివసించే జార్వా ఆదివాసీలు కనిపిస్తారు. వారితో మాట్లాడటం, ఫొటోలు తీయడం నిషేధం.
**మెరీనా పార్క్ అక్వేరియం:** పోర్ట్‌బ్లెయిర్‌లోని మెరీనా పార్క్ అద్భుతంగా ఉంటుంది. ఐదు భాగాలున్న పార్క్‌లో భౌగోళిక సమాచారం, పురావస్తు, స్థానిక ప్రజల జీవన విధానం, సముద్ర జీవుల విశేషాలు, అండమాన్-నికోబార్ చరిత్ర గురించి చెబుతారు. భారతీయ నౌకాదళం మెరైన్ పార్క్‌ను నిర్వహిస్తోంది. పోర్ట్‌బ్లెయిర్‌లోనే రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉంటుంది. ఇందులోని ఆటలు చిన్నారులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తాయి.
**లిటిల్ అండమాన్:** ఈ చిట్టి దీవి సర్ఫింగ్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది.
ఇది పోర్ట్‌బ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి బీచ్‌లో ఏనుగుపై విహారం భలేగా ఉంటుంది.

# గ్లౌవ్స్ వేసుకున్నా.. బ్రౌజ్ చేయొచ్చు



చలికాలంలో విహారయాత్రలకు ఎక్కువగానే వెళ్తుంటాం. ఎముకలు కొరికే చలిని తట్టుకోవడానికి ఆపాద మస్తకం రక్షణ కవచాలు ధరిస్తుంటాం! అందులో చేతులకు వేసుకునే గ్లౌవ్స్ కూడా ఉంటాయి. ఇవే పెద్ద చిక్కు తెచ్చిపెడతాయి. గ్లౌవ్స్ ఉన్న చేతులతో చరవాణి తాకేతెరను ఎంత తడిమినా అది తెరుచుకోదు. పోనీ.. ఫోన్ వాడిన ప్రతిసారీ గ్లౌవ్స్ తొలగిద్దామా అంటే అదీ కుదరదు. టచ్ స్క్రీన్ వింటర్ గ్లౌవ్స్ వేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. వీటికి ఉండే గ్రిప్‌తో సులువుగా ఫోన్ ఆపరేట్ చేయొచ్చు. ఇంటర్నెట్ బ్రౌజ్ కూడా చేయొచ్చు. వేలిముద్ర లాక్ పెట్టుకుంటే మాత్రం.. గ్లౌవ్స్ తీసేయాల్సిందే! ఆన్‌లైన్ అంగట్లో టచ్ స్క్రీన్ గ్లౌవ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.500 నుంచి రూ.2,000 వరకూ ఉంది.

# కీటకాలకు షర్ట్‌సర్ట్యూట్

విహారమన్నాక ఏ తీరానికో వెళ్లిపోతుంటాం. అడవిలో ఉండిపోతాం. పుణ్యక్షేత్రానికి చేరుకుంటాం. ఎక్కడికి వెళ్లినా.. అంతటా ఎదురయ్యే ఇబ్బంది దోమల బెడద. ఈ షర్ట్ వేసుకుంటే.. దోమలు మీ దగ్గరికి రావు. ఇందులోని ప్రత్యేకమైన ఫ్యాబ్రిక్ దోమలను మీ దరికి రానీయదు. దోమలే కాదు.. ఏ కీటకాలూ దగ్గరకు రావు. ఆన్‌లైన్ మార్కెట్‌లో మస్కిటో రిపెలెంట్ దుస్తుల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.2,500 నుంచి మొదలవుతోంది. దుస్తులే కాదు.. మస్కిటో రిప్పెలెంట్ బాండ్లు, కీచెయిన్లు కూడా లభిస్తున్నాయి. వీటిని దగ్గరుంచుకున్నా.. కీటకాల ఆటలు సాగవిక.



# విహారంలో ఆహారం

విహార యాత్రలో తినే వేళలు.. తినే పదార్థాల విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఎక్కడపడితే అక్కడ, ఏది పడితే అది తినేస్తుంటారు. దీనివల్ల మీ ప్రయాణం భారంగా మారే ప్రమాదం ఉంది. ఆహారం విషయంలో ఈ సూచనలు పాటిస్తే మీ ప్రయాణం ఆద్యంతం ఆనందంగా సాగిపోతుంది.



- ప్రయాణంలో ఉన్నప్పుడు ప్రతి రెండు గంటలకోసారి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జీవక్రియలు సాఫీగా సాగుతాయి.
- అన్ని ప్రదేశాల్లో మనకు నచ్చిన ఆహారం దొరకదు. అందుకే పళ్లు, డ్రైఫ్రూట్స్, చాక్లెట్లు, బిస్కెట్లు దగ్గరుంచుకోవాలి.

సోడా, కూల్‌డ్రింక్స్‌కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తాగండి.
తరచూ నీళ్లు తాగుతుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది.
ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల జోలికి వెళ్లకపోవడం మంచిది.
ప్రయాణంలో ఫలానా ఆహారమే కావాలంటే కుదరదు. పట్టువిడుపులు ఉండాలి. ఏది తిన్నా.. మితంగా తినడం ఉత్తమమైన మార్గం. మసాలాలు లేని పదార్థాలను ఎంచుకోండి.